# పుస్తక ప్రియులకు మహదవకాశం

| | కథా సంపుటాలు - సంకలనాలు | రచయిత | | అసలు ధర | తగ్గింపు ధర |
|---|---|---|---|---|---|
| 1. | **రసికరాజ తగువారము కామా?** | వసుంధర | . . . | రు. 72-00 | రు. 60-00 |
| 2. | **కథామహల్ - (1999)** | 37 మంది రచయితలు | . . . | రు. 116-00 | రు. 95-00 |
| 3. | **నేనూ-చీకటి** (నవల) | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 4. | **కాశీభట్ల వేణుగోపాల్ కథలు** | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 5. | **కథామహల్ - 2001** | 20 మంది రచయితలు | . . . | రు. 80-00 | రు. 70-00 |
| 6. | **బ్రెయిన్ డ్రెయిన్ (అను) అమెరికా మజిలీ కథలు** | కవన శర్మ | . . . | రు. 75-00 | రు. 60-00 |
| 7. | **కథామహల్ - 2002** | 38 మంది రచయితలు | . . . | రు. 116-00 | రు. 95-00 |
| 8. | **'రచన' కార్టూన్లు** | 79 మంది కార్టూనిస్టులు | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 9. | **డా॥ చిత్తర్వు మధు కథలు** | డా॥ చిత్తర్వు మధు | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 10. | **దిగంతం** *(నవల)* | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 11. | **మంచుపూవు** *(నవల)* | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 12. | **చిరునవ్వు వెల ఎంత?** *(హాస్య కథలు)* | వసుంధర | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 13. | **గణిత విశారద** *(చిన్నపిల్లల నవల)* | అవసరాల రామకృష్ణారావు | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 14. | **హంసగీతం** *(చారిత్రాత్మక నవల)* | వివినమూర్తి | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 15. | **ఈతరం స్త్రీ** *(నవల)* | అర్నాద్ | . . . | రు. 80-00 | రు. 70-00 |
| 16. | **కథావాహిని - 2003** | 32 మంది రచయితలు | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 17. | **తపన** *(నవల) (రెండవ ముద్రణ)* | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 60-00 | రు. 50-00 |
| 18. | **బంగారు రోజులు** *(నవల)* | కవనశర్మ | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 19. | **నివేదన** *(కావ్యం) (రెండవ ముద్రణ)* | రవీంద్రనాథ్ ఠాగూర్ | . . . | రు. 30-00 | రు. 25-00 |
| 20. | **ఇరాక్ డైరీ** | కవనశర్మ | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 21. | **శ్రీరాముని దయచేతను..** *(నవల)* | వసుంధర | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 22. | **కథావాహిని - 2004** | 34 మంది రచయితలు | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 23. | **పసిడి మనసులు** | జి. జానకీశాస్త్రి | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 24. | **వెన్నెల కురిసిన రాత్రి** | అక్కినపల్లి సుబ్బారావు | . . . | రు. 80-00 | రు. 70-00 |
| 25. | **కథ కంచికి....** | ఎం.ఎస్. ప్రకాశరావు | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 26. | **కలకాలం నిలిచేది** | తటవర్తి రామచంద్రరావు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 27. | **కథావాహిని - 2005** | 30 మంది రచయితలు | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 28. | **అర్ధానుస్వారం** | ఎన్. తారక రామారావు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 29. | **'రచన' అనువాద కథలు** | 30 మంది రచయితలు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 30. | **'రచన' అనువాద నవలలు** | ముగ్గురు రచయితలు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 31. | **సాలెగూడు** www.utopia.com *(నవల)* | డా॥ చిత్తర్వు మధు | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 32. | **రమణీయం** | అనామకుడు | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 33. | **కథావాహిని - 2006** | 27 మంది రచయితలు | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 34. | **కథాప్రహేళిక కథలు** | వివిన మూర్తి | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 35. | **బంధం** | ఆర్నాద్ కథలు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 36. | **ఔనా...!** | డా॥ చిత్తర్వు మధు | . . . | రు. 80-00 | రు. 70-00 |
| 37. | చంద్ర కార్టూన్లు | చంద్ర | . . . | రు. 120-00 | రు. 100-00 |
| 38. | విలువల వెల ఎంత? | ఎలక్ట్రాన్ | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 39. | ఐసిసియు (నవల) | డా॥ చిత్తర్వు మధు | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 40. | శీలమా అది ఏమి? | అనామకుడు | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 41. | ఘోష | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 42. | శంఖారావం | తురగా జయశ్యామల | . . . | రు. 80-00 | రు. 70-00 |
| 43. | వీరవిక్రమార్కము (అను)బొమ్మలు చెప్పిన కథలు | పాలెపు బుచ్చిరాజు | . . . | రు. 80-00 | రు. 70-00 |
| 44. | తెలుగు నాటక సాహిత్య-హాస్యరస పోషణ | ఎన్. తారక రామారావు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 45. | నాకూ విశ్రాంతి కావాలి! | వి. రామలక్ష్మి | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 46. | మీరు దొంగ కాదా మాస్టారూ! | కనుమూరి (కోడూరి) పద్మిని | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 47. | ముళ్ళ కుర్చీలు | ఎలక్ట్రాన్ | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 48. | బై...బై... పోలోనియా! (నవల) | డా॥ చిత్తర్వు మధు | . . . | రు. 130-00 | రు. 110-00 |
| 49. | కథావాహిని - 2007 | 26 మంది రచయితలు | . . . | రు. 130-00 | రు. 110-00 |
| 50. | సైన్సు నడచిన బాట (విజ్ఞాన వ్యాసావళి) | కవన శర్మ | . . . | రు. 50-00 | రు. 40-00 |

A SERVICE ORIENTED INSTITUTION ADMINISTRATED BY Y.V.S.R.S. SAI

మీకు కావలసిన పుస్తకాలను ఉదహరిస్తూ, వాటి ఖరీదుకు సరిపడా సొమ్మును ఎమ్.ఓ/డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా పంపితే, ఖర్చులు భరించి పోస్టులో కోరిన పుస్తకాలు పంపబడగలవు. రిజిష్టర్డు పోస్టులో పొందగోరిన వారు ప్రతి ఒక్క ఆర్డరుకు రూ. 17/- అదనంగా పంపాలి. **V.P.P. పద్ధతి లేదు**. DD to be drawn in favour of "VAHINI BOOK TRUST" payable at "Hyderabad".

వాహిని బుక్‌ట్రస్ట్
1.9.286/3 విద్యానగర్. హైదరాబాద్ 500044

సంపుటి : 7
సంచిక : 12
మార్చి : 2008

184

పేజీలు : 100
వెల : రూ. 20/-

ఇంటింటి పత్రిక

ముఖచిత్రం : ఉల్క    చిత్రకారుడు : బాలి

చిరునామా:1-9-286/2/P, విద్యానగర్ (రాంనగర్ గుండు దగ్గర), హైదరాబాద్-500044. ఫోన్:(ఆ):27071500 (ఇ): 27077599
*email : rachanapatrika@hotmail.com, rachanapatrika@gmail.com   www.rachana.net*

సంపాదకీయం..... 5

## కథలు

అనగనగా ఒక మంచి కథ 11

కొత్త ఇల్లు - పవని నిర్మల ప్రభావతి

కథాప్రహేళిక కథ :: సత్తుబిళ్ళలు 26
- డా॥ ఎ. సుబ్బారావు

మలుపు - మాధవ్ మౌర్య 33

పాత సైకిల్ - టి.ఎస్.ఎ. కృష్ణమూర్తి 42

అనువాద కథ :: స్త్రీ జీవితం 47
- ఉర్దూ : సదత్ హసన్ మంటో
తెలుగు : కొండా కోటిరెడ్డి

చింటూ - జక్కాన సింహాద్రినాయుడు 87

## అక్కడక్కడక్కడా

కార్టూన్లు

## ప్రత్యేక రచన

తమసోమా జ్యోతిర్గమయ
- ఖరిడేహాల్ వేంకటరావు 92

## శీర్షికలు

ఉత్తర రచన 6

పజిలింగ్ పజిల్ 8
నిర్వహణ : సత్యం మందపాటి

సాహితీ వైద్యం - వసుంధర 72

## సీరియల్ రచనలు

గ్లేషియర్ - డా॥ మంథా భానుమతి 17

మెలికల మరులు - ఎలక్ట్రాన్ 56

రాణీగారి కథలు - సలీం 80

అమెరికామెడీ కబుర్లు - వంగూరి చిట్టెన్ రాజు 94

వచ్చే సంచికలో కథకులు .....

**కవనశర్మ, ఎలక్ట్రాన్, పొన్నాడ కుమార్,**

**వియోగి, యర్రమిల్లి విజయలక్ష్మి,**

**బి.వి.కరుణాకర్ తదితరులు**

**సలహాదార్లు**
కాళీపట్నం రామారావు
కవన శర్మ
అత్తలూరి నరసింహారావు
వసుంధర
కోడూరి శ్రీరామమూర్తి
కేతు విశ్వనాథరెడ్డి
డా. ఎన్. సురేంద్ర
వై. రాంబాబు & శాయి
డా. డి.వి.ఆర్. పూషా



**మార్కెటింగ్**
పి.ఆర్. మార్కెటింగ్
1-2-559/సి, మొదటి అంతస్థు,
నల్లకుంట, హైదరాబాద్-44
ఫోన్: 040 -27612041
**సంపాదకుడు**
వై.వి.యస్.ఆర్.యస్.తల్పశాయి
**అసోసియేట్ ఎడిటర్**
'హంసలేఖ'

*The Only Magazine Administered by Writers*

**కొత్త చిరునామా :**

**'రచన' కార్యాలయం మా నూతన గృహానికి మార్చబడింది**




**కొత్త చిరునామా :**
**1-9-286/2/P**
**(రాంనగర్ గుండు దగ్గర)**
**విద్యానగర్**
**హైదరాబాద్ - 500 044**

184

**ఈ పత్రిక మీది! మీ అభిరుచుల మేరకు పత్రికను రూపొందించడం మా వంతు!! అభిమానించి ఆదరించడం మీ వంతు!!!**

# ఉత్తర రచన



'రచన' పాఠకులకు నమస్కారం. 'రచన' పత్రిక కోసం నేను పజిలింగ్ పజిల్ తయారు చేయడం మొదలుపెట్టి ఒక నెల తక్కువగా మూడున్నరేళ్ళు అయింది. అంటే నలభై ఒక్క సంచికలకు సరిపడా మీతో పాటూ పద చదరంగం ఆడుకున్నామన్న మాట. దీంట్లో మీరే గెలిచారు. ప్రతి నెలా విజేతలు, విజేతలు కాని విజేతలు, పజిల్ పూర్తి చేసుకుని తమకు తామే పరీక్షించుకునే అజ్ఞాత విజేతలు, కొందరు ఒకటిన్నర రెండు తప్పులు చేసి పక్కన పెట్టిన విజేతలూ... అందరికీ నా వందనాలు. శాయిగారి సంగతి సరేసరి. ఆయన ప్రోత్సాహం లేకుండా ఇది జరిగి వుండేదే కాదు.

అప్పుడప్పుడూ, అక్కడక్కడా తప్పులు దొర్లినప్పుడు ముఖమాటం లేకుండా చెప్పి, నా తప్పులు దిద్దుకునేటట్లు చేసిన మిత్రులకి, ముఖ్యంగా నేను అభిమానించే వివికె రంగా రావుగారికి, ప్రత్యేక ధన్యవాదాలు.

నాకు అంతగా సమయం చిక్కక పోయినా, తెలుగు భాష మీద వున్న ప్రేమ కొద్దీ ఇవి తయారు చేశాను. వ్రాస్తున్న కొద్దీ తెలుగు భాషలోని అందాలు ఇంకా బాగా అర్థమవసాగాయి. మీతో పాటు ఆ ఆనందాన్ని నేనూ పంచుకున్నాను. నేను వ్రాద్దామని అనుకున్న వేరే రచనలు వెనక పడడంవల్ల, ఈ శీర్షిక ఇంతటితో నేను చేయటం ఆపేస్తున్నాను. ఇది వ్రాయటం ఆపేస్తున్నాను. కానీ, ప్రతి నెలా పూర్తి చేయడం మాత్రం మీలాగానే నేనూ మానను. ఉంటాను.

– సత్యం మందపాటి (ఆస్టిన్, యుఎస్ఎ)


Jayanthi Papa Rao
39-7-41/3, MURALINAGAR
VISAKHAPATNAM-530 007
Phone : 0891-2557961

18-02-2008
18-02-2008

(ఈ అచ్చు తప్పులకు మీరన్నట్లు మీ రాత తీరు తీరే అన్నది నిస్సందేహ కారణం!
– సం॥)

చలంగారి వెంటరితనం 'చిమ్మచీకటి'. కొందరి బ్రతుకులట్లాగే తగలడతాయి. లోనికిపొయ్యెకొంది, గుండె గుబులెక్కి పోతోంది. మనసు చికాకెత్తి పోతోంది. గుండె మీదో పేద్ద బండ. ఊపిరాడి చావదు. పెళ్ళామ్మీద, పిల్లల మీద అంత ప్రాణం పెట్టే వాడినొదిలేసి, ఆ లమ్డీముండ ఆ పోకడేమిటి, ఆ పోవటమేమిటి. ఆ డిప్టీవీర్యం చప్పబడిందా? ముక్కుపొడుమా? నస్యం గిస్యం? ఏమో.... ఏమిటో?

అస్సలు ఈ ప్రేమా దోమా, very confusioning. లాజిక్కుకు చిక్కదు. తావలచింది రంభ. కావలసింది లాక్కోటం, నరుక్కుపోటం. నేనేం వాణ్ణిష్టపట్టంలా, నా కోసం ,వాడు పడి ఛస్తేనాకేంటి, వాడి పరువు ప్రతిష్ఠ గంగలో కలిస్తే నాకేంటి. అందుకే, నాయనా దేనిమీదా అతిగా మనసు చేసుకోకు, మమత పెంచుకోకు.

But the man is great. డిప్టీ పెళ్ళా నొదులుకోలేదు. ప్రయత్నించి చూచాదుగాని వల్ల కాలా. భార్యాబిడ్డలు అతని బ్రతుకుని అంతగా ఆక్రమించారు. వాళ్ళు లేకపోతే తను బ్రతకలేదు. ప్రేమతో వచ్చిన చిక్కంతా అంతే. తన జీవితంతో ఫుట్‌బాల్ ఆట ఆడేసినా, ఆ మానవుడు తాను ప్రేమించే మనిషిని ఇట్టే మన్నించేయగల్డు. అదేగా డిప్టీ చేసింది. ఈ పని మనకి నవ్వు తెచ్చెయ్యొచ్చు తప్పు. అసలుకి మనబ్రతుకుల్లో ఈ వ్యవ హారం వుండి ఛస్తేగా, మనకి తెలిసేడిస్తేగా. అదేమిటో, అట్లా ఎందుకు జరిగిందో మన బుర్రకు తోచేందుకు, మన బండగుండెల్ని తట్టేందుకు.

చలంగారి తొలికథల్లోది గామోసు ఈ 'వెంటరితనం' – గుండె పిండేసాడు. ఆ డిప్టీ పెళ్ళాం కన్పిస్తే పొడిచేస్తా. ఆయన్ని ప్రపంచం స్త్రీవాది అంటుంది, ఆయన 'స్త్రీ' తొలి పలుకుల్లో అట్లానే రాసుకున్నట్లు గుర్తు. చిత్రం!డిప్టీ పోలీసు సూపరెంటు. వెంకట బ్రహ్మాన్ని ఎంత empathyతో మన ముందుకు తెచ్చాడు! గాలిలో కంఠం కలిసి పాట పైకి లాక్కెళితే, పొట్టలో పేగులరుపు కిందకి లాగింది. పెరుగు పచ్చడి పప్పు అసలే కాదు. రాచ్చిప్ప! దీపం శెమ్మ కూడా జ్ఞాపకం అట! డిప్టీ has an eye for detail! చలంగారి కథ బాగుందంటే తంతారేమో?! silly certification.

– కొండా కోటిరెడ్డి, (ఘజియాబాద్)

'అటచనిగాంచే భూసురుదు' అనే పద్యం చదువుతుంటే హిమాలయాలలో సంచరిం చిన అనుభూతి కల్గుతుంది. 'ట్సేరింగ్ డోల్‌మా' లోకం కథ మనలను సింధూ నది పరీవాహక ప్రాంతాన్ని, లడఖీయుల జీవన విధానాన్ని మరెన్నో చారిత్రక విశేషాలతో మనసును పరవశింపచేశారు గిడుగువారు. 'వర్షిణి' కథ నేటి బిజీ బిజీ జీవితాలలో తన వారి కోసం సమయం కాసింత కేటా యించింతే పొందే అనుభూతులకు విలువ యివ్వటం సాధ్యమా? నాగలక్ష్మిగారి కథ అందుకు సమాధానం. కథాపీఠం పురస్కా రానికి తగినదే.

– ఆర్. ఇంద్రావతి (విజయవాడ)

జనవరి, 2008 మాసపు 'రచన' పత్రిక ఈ రోజు నాకు అందినది. అందలేదని వ్రాసిన వెంటనే ఒక పత్రిక పంపినందుకుల మీకు కృతజ్ఞతలు తెలుపుతున్నాను.

మా కాలనీ పోస్టుమేన్ పోయిన నెలలో సెలవుపై వెళ్ళాడు. అతని స్థానంలో వచ్చిన పోస్టుమేన్ తపాలు సక్రమంగా అందించలే దనిపిస్తోంది. తమది కాని తపాలు, పొర పాటుగా అందితే, ఆ తపాలు ఎవరికి చెంద వలనో వారికి అందజేయాలనే సదుద్దేశం కాలనీ వాసులకి లేదనుకొంటాను. అందుకే పోయిన నెల 'రచన' ప్రతి నాకు అందలేదని పిస్తోంది.

మరోసారి మీకు కృతజ్ఞతలు తెలియజేస్తు న్నాను. వ్రాయగానే ఒక ప్రతిని పంపింనం దుకు నమస్కారం.

– ఉడాలి నరసింహమూర్తి,
(హైదరాబాద్)

Statement about ownership and other particulars about Rachana Entinti Patrika

**FORM - IV (SEE RULE - 8)**

| | | |
|---|---|---|
| Place of Publication | : | Hyderabad |
| Periodicity of Publication | : | Monthly |
| Printers Name | : | Y.V.S.R.S. Sai |
| Whether Citizen of India | : | Yes |
| Address | : | 1-9-286/3, Vidyanagar, Hyderabad - 44 |
| Publisher's Name | : | Y.V.S.R.S. Sai |
| Whether Citizen of India | : | Yes |
| Address | : | 1-9-286/3, Vidyanagar, Hyderabad - 44 |
| Editor's Name | : | Y.V.S.R.S. Sai |
| Whether Citizen of India | : | Yes |
| Address | : | 1-9-286/3, Vidyanagar, Hyderabad - 44 |
| Names and Address of Individuals who own the News Papers and Partners or share holders holding more than one percent of the total capital. | : | Y.V.S.R.S. Sai 1-9-286/3, Vidyanagar, Hyderabad - 44 |

I, Y.V.S.R.S. Sai, hereby declare that the particulars given above are true to the best of my knowledge and belief.

Sd/-

Date : 01-03-2008 — Signature of the Publisher.

అనగనగా ఒక మంచి కథ...

# కొత్తజిల్లు

రచన నిర్మలప్రభావతి




(కథారచనా కాలం నాటి రచయిత్రి :: చిత్రకారుడు : ఎస్. శంకరనారాయణ, చెన్నయ్)

# కొత్తగళ్ళు

పవని నిర్మలప్రభావతి

"ఏమిటి పార్వతీ! ఏం చేస్తున్నావ్?"

ఐదునిముషాలుగా వంటగది గుమ్మం దగ్గర నిల్చుని తదేకంగా చూస్తున్నాడు విశ్వం. చేటలో బియ్యంలోని బెడ్డలు ఏరుతోందనుకున్నాడు. కానీ ఆ పనికాదు ఆమె చెయ్యటం. బియ్యం మీద ఓ పెద్ద సున్నా చుట్టింది వేలితో. ఆ సున్నాలో అడ్డుగీతలూ, నిలువు గీతలూ, చిన్న చిన్న గళ్ళలా వేస్తోంది. తన ఉనికినికూడా గమనించ లేనంతగా తదేకంగా దృష్టి సారించి వుందా గళ్ళమీద! ఇక ఉండబట్టలేక అడిగేశాడు.

త్రుళ్ళిపడి తలెత్తిచూచింది పార్వతి. భర్త అడిగిన ప్రశ్నేమిటో, అతగాడు ఎప్పుడు ఆఫీసునుంచి ఇంటికి వచ్చాడో బోధపడలేదు.

"నువ్వేదో బొమ్మలు గీస్తావని...... అఫ్‌కోర్స్...అవి ఫలానా బొమ్మలని తెలీదనుకో......మన పెళ్ళికిముందు, మీ అన్నయ్య నాతో అన్నాడనుకో...ఐనా ఇలా చేటలో బియ్యంమీద చిత్రలేఖనం చేస్తావని నాకు తెలీదు...ఇంతకూ 'అది అమూర్త శిల్పమా? ఐ మీన్ మాడరన్ ఆర్టా?" నవ్వుతున్న అతగాడి కళ్ళలో కొంటెతనం ప్రతిఫలిస్తోంది. ఆ సుదీర్ఘమైన విమర్శకు మరో సమయంలో అయితే చాలా ఘాటైన సమాధానమే చెప్పి వుండేది. కానీ, షుమారు ఓ ఇరవై నిముషాలుగా చేటలో బియ్యం మీద వ్రేళ్ళతో వేస్తున్న ప్లాన్ తాలూకు ఆలోచనలతో బుర్రంతా బరువుగా వుంది. స్టౌ మీద గిన్నెలోని ఎసరు మరుగుతున్నందుకు నిదర్శనంగా గిన్నెమీది మూత ఎగిరెగిరి పడుతోంది.

"ఎసట్లో బియ్యంవేసి మీకు కాఫీ ఇస్తాను. కూర్చోండి," అంది మాట మారుస్తూ, అక్కణ్ణుంచి లేచి.

"ఇంతకూ ఆ చిత్రకళ ఏమిటో చెప్పావుకావు," పీట వాల్చుకు కూర్చుని మళ్ళీ మొదటికొచ్చాడు విశ్వం.

"ఊహూఁ ఆ సంగతి ఇప్పుడు కాదు."

"మరెప్పుడు? ముహూర్తం చూడాలా?"

"మీకు వినే ఓపికా, నాకు చెప్పే తీరికా వున్నప్పుడు చెబుతాను. ఊఁ కాఫీ తాగేసెయ్యండి!"

ఇక ఇప్పుడు పార్వతి ఏమీ చెప్పదని తెలుసు విశ్వానికి. మాట్లాడకుండా కాఫీ తాగి తన గదిలోకి వెళ్ళిపోయాడు.

కానీ ఆరోజే కాదు, వరుసగా ఆ తర్వాత తరచూ ఎప్పుడు చూచినా, పార్వతి చేతివ్రేళ్ళు, నేలమీదో, గోడమీదో, పరుపుమీదో, పీటమీదో, భోజనం చేస్తూ,చేస్తూ కంచంలోనో,చివరకుగాలిలోనైనాసరే సున్నాలు చుట్టడం, గళ్ళు వేయటం, చెరిపివేయటం, స్క్వేర్ లు చిత్రించటం, చుక్కలు పెట్టడం, చెరిపి వేయటం లాంటివి విశ్వం చూస్తూనే ఉన్నాడు. అలాటి సమయాలలో పార్వతి ఎంత పరధ్యాన్నంగా వుంటుందోకూడా తెలుసుకున్నాడు. వరండా మెట్లెక్కి వస్తుండగానే, వంట ఇంట్లో మూలగా వున్న పార్వతికి తన పదధ్వని వినిపించేది. నడకనుబట్టి మనిషినిపోల్చుకొని, "వచ్చారు కదూ! ఒక్క క్షణంలో కాఫీ తెస్తున్నానుండండి!" అంటూ ఎదురొచ్చేది. ఏ కొత్త వూహ బుర్రలోకి వచ్చినా, దానిని తనకు వినిపించేవరకూ తహతహ లాడిపోయేది. అలాటి పార్వతి అస్తమానం పరాకుగా వుంటోంది. ఆమె వెనకగా వచ్చి నిల్చున్నా, గమనించలేనంతటి స్తబ్ధుగా తయారయింది. ఈ సున్నాల, ఈ స్క్వేర్‌ల చిత్రాల, గళ్ళరహస్యమేమిటి?

"కొంపదీసి కుటుంబ నియంత్రణం తాలూకు అడ్వర్‌టైజ్‌మెంటు కోసం, ఏదేనా కొత్త మోడల్ చిత్రించటంలేదు కదా నువ్వు?" అన్నం తింటూతింటూ మధ్యలో, కంచంలో వరుసగా ఆరు చుక్కలు పెట్టి, ఆ ఆరింటినీ కలుపుతూ ఏదో డిజైన్ వేలితో వేస్తున్న పార్వతి వేపు విస్మయంగా చూస్తూ అడిగాడు విశ్వం.

"ఊహూఁ! భోజనం కానీండి."

సినిమాకని బయల్దేరా రిద్దరూ.

"సరదాగా నడిచే వెడదాం. కొత్తగా ఇళ్ళు కడుతున్న కాలనీ ముందుగా వెడదాం. చాలా అందంగా వున్నాయట కదూ ఆ ఇళ్ళు?" అంది పార్వతి రిక్షా మాట్లాడబోతున్న విశ్వాన్ని వారిస్తూ.

విశ్వం విస్మయంగా చూశాడు. సరదాగా ఎప్పుడేనా అలా నడిచివెడదాం రమ్మంటే "వద్దుబాబూ! అన్ని జతల కళ్లూ నా కేసే చూస్తున్నట్లూ... ఏదోగా వుంటుంది నాకు. రిక్షాలో పోదాం!" అనే పార్వతేనా ఈ మాటలనటం?

కొత్తగా ఇళ్లు కడుతున్న ఆ కాలనీలో ఇళ్ళన్నీ ఒక్కోటి ఒక్కో ఫ్యాషన్‌లో అందంగా వున్నాయి. పార్వతి చాలా

(మిగతా భాగం పత్రికలో చదవండి)

# సత్తు బిళ్ళలు

డా॥ ఎ. సుబ్బారావు

**“మూర్తి** ఏడీ?” అంటూ లోపలికి వచ్చి కుర్చీలో ఆసీనుడయేడు రమేష్.

“బాత్రూంలో ఉన్నాడు. కాని నువ్వేంటి దెయ్యాన్ని చూసినట్లు అలా వున్నావు?” అనడిగేడు రామం.

“ఈ వేళ ఉదయం ఎనిమిది గంటలకి జగదాంబ జంక్షన్ దగ్గర ఆటోలో వెళ్తున్న కాదంబరిని చూసేను,” అని సమాధాన మిచ్చేడు రమేష్

“ఎవరినో చూసి కాదంబరి అని భ్రమ పడి ఉంటావు. కాదంబరి ఇక్కడెందుకుంటుంది?” అన్నాడు రఘు.

“మనిషిని పోలిన మనిషి ఉండవచ్చు. కాని ఆమె కాదంబరే అని గంటాపథంగా చెప్పగలను” అని గట్టిగా అరిచినంత పని చేసాడు రమేష్.

“ఎలా ఉంది కాదంబరి?”

“లావెక్కి ఛండాలంగా ఉంది,” అంటూ పెళుసుగా జవాబిచ్చాడు రమేష్.

ఎవ్వరూ మాటలాడకుండా ఆలోచనలో పడ్డారు.

‘ఛండాలంగా ఉంద’ని కాదంబరి మీద అక్కసంతా వెలికక్కేడు తను, తనకి కనిపించిన కాదంబరి రవ్వంత ఒళ్ళు చేసినా, ఆమెలో అలనాడున్న నేవళీకత ఏమీ తరగలేదు. ఆ నేవళీకతే, ఆ తళ తళ అందుకోబోయి తను భంగపడ్డాడు. అయినా స్త్రీకి అంత బుర్ర తిరుగుడు మంచిది కాదు అనుకుంటూ చెంప తడుముకున్నాడు రమేష్.

బాత్రూం తలుపు తెరుచుకుని మూర్తి గదిలోకి వచ్చేడు.

“మూర్తీ, ఈ వేళ అయినా ఆటవిడుపు ఉందా లేక ఎప్పటి లాగే సొద్దు వ్యవహార మేనా?” అంటూ మొదలు పెట్టేడు రామం.

మూర్తి, రామం మాటల్ని పట్టించుకోక పోవడం చూసి, “అదేమిటి గురూ, ఈవేళ వాడి ఏభైయవ జన్మదినం. మనకి శాంతి చేయకపోతే మన శాపాలు వాడికి తగులుతాయి,” అంటూ ఋషి ఫోజు పెట్టేడు రమేష్.

“వాడు అసలే ముభావపు మనిషి, వాడిని కంగారు పెట్టకు, శాంతి చేస్తాడు లేరా,” అంటూ మూర్తి తరుపున వకాల్తా అందుకున్నాడు రఘు.

శనివారం ఉదయం, యధాప్రకారం బ్రహ్మాచారి మూర్తి ఫ్లాట్‌లో కాఫీకి సమావేశ మయింది మిత్ర బృందం.

“కృష్ణా, కాఫీ డికాక్షన్ క్రిందకి దిగిందేమో చూడు” అంటూ సంభాషణని ఇంకో దిశలో మళ్ళించబోయేడు మూర్తి.

“అలా మాట మారిస్తే కుదరదు. నువ్వు ‘ఊ’ అంటే, రాత్రి భోజనానికి ఇంటికి రానని మా ఆవిడతో ముందస్తుగా చెబుతాను. లేకపోతే వండిన అన్నాన్ని రేపు స్నానంగదిలో తలంటుకోమని ఉంచుతుంది మా ఆవిడ” అన్నాడు రమేష్.

“శనివారం సెలవు రోజు. ఇంకా విశాఖ పట్నం పూర్తిగా కళ్లు విప్పలేదు. ఇప్పటి నుంచే రాత్రి గురించి తాపత్రయం అనవసరం. మూర్తి మౌనం, పూర్తి అంగీకారం అన్నది మనందరికీ తెలిసినదే” అంటూ రఘు, రమేష్‌ని శాంతపరచ ప్రయత్నించాడు.

“మన నలుగురిలో అందరికన్నా చిన్న వాడైన మూర్తికి ఏభై ఏళ్లు వచ్చేయి. ఏభై వచ్చేయి అంటే జీవితం ఎత్తులోంచి పల్లం లోనికి దిగడం ఆరంభమైందన్నమాట. మనతో ఇంజనీరింగ్ పాసయిన వాళ్ళు ఏం చేస్తున్నారో” అంటూ ఆలోచనలో పడ్డాడు రామం.

---

## కథా ప్రహేళిక



184

**పాఠకవర్యులారా!**
**కథాప్రహేళికలో కలం పెట్టండి!!**

- ‘కథాప్రహేళిక’లో ప్రకటింపబడే కథల మీద రెండు పేజీలకు మించని విశ్లేషణలు పంపాలి.
- బహుమతి పొందిన రెండు విశ్లేషణలకు చెరొక నూటపదహారు రూపాయలు విలువచేసే కథా సంకలనాలను అందజేయడం జరుగుతుంది.

**కూపను జతచేయడం మరువకండి!**

**ముగింపు తేదీ : 10 - 4 - 2008**

“ఇదిగో మన ఇంజనీరింగ్ బేచ్ సావనీర్ పుస్తకం” అంటూ అల్మారా తలుపు తెరిచి పుస్తకాన్ని బైటకి లాగేడు మూర్తి. ట్రేలో, నాలుగు కాఫీ కప్పులతో గదిలోనికి వచ్చి, అందరికీ చెరొక కప్పుని అందిచ్చేడు కృష్ణ. ఒక గుక్క కాఫీ తాగి, “మూర్తి ఈ కిష్టిగాడికి మంచి తరిఫీదు ఇచ్చేడు” అన్నాడు రామం. రమేష్, రఘులు దానితో ఏకీభవిస్తూ తలలూపేరు. కాకినాడ హాస్టల్‌లో ఉన్నప్పుడు ఎలాంటి గలాభా చేసేవారో గుర్తుకు తెచ్చుకున్నారు.

“మన బేచ్‌లో గోఖలే, వర్మలని మినహాయిస్తే అందరూ ఈ దేశంలో ఉన్నారు. మనకి ఆచూకీ తెలిసిన వాళ్ళందరూ సమావేశమయి, అదే సమయంలో గోఖలే, వర్మలని కూడా వచ్చి కలవమంటే చాలా బాగుంటుంది. మూర్తికి వాళ్ళిద్దరితో ఉత్తర ప్రత్యుత్తరాలు ఉన్నాయి కాబట్టి ఈ యాభైయవ జన్మదినోత్సవ రోజున ఆ ప్రయత్నానికి మూర్తి పునాది వేస్తే ఎలా ఉంటుంది?” అనడిగేడు రఘు.



“వాళ్ళు ఐదారేళ్ళకి ఒకసారి ఈ దేశం వస్తారు. వాళ్ళిద్దరికీ హైదరాబాద్‌లో బంధువులు ఉన్నారు. వాళ్ళని చూసి తిరిగి తమ దేశానికి వెళ్లిపోతారు. అందుచేత ఆ ప్రతిపాదన మంచిదైనా ఆచరణలో పెట్టడం వీలవదు. వాళ్ళ కష్టాలు మనకి, మన ఇబ్బందులు వాళ్ళకి అర్థమవవు” అన్నాడు మూర్తి.

“చదువుకునే రోజులు ఎంత హాయిగా వెళ్ళేయో!”

“అవును, చదువుకుంటున్న ఆ రోజుల్లో ఏవేవో ఊహలు, ఆదర్శాలు ఉండేవి.

(మిగతా భాగం పత్రికలో చదవండి)




# లోలకం

కుడి ఎడమైతే పొరపాటు లేదనీ, ఓటమి లేదనీ ఖచ్చితంగా చెబుతుంది – కాలాన్ని ముందుకు నడిపించే లోలకం – వసుంధర

**వేమూరి వేంకటేశ్వరరావు**

ఆ మధ్య ఒక తెలుగు సాహితీ సదస్సుకి వెళ్ళేను. ఇది తానా, ఆటాల మాదిరి ఎంతో ఆర్భాటంగా పెద్దలు జరిపే తిరునాళ్ళు కాదు. తెలుగు అంటే నిజంగా అభిమానం ఉన్న పిన్నలు నలుగురు కలుసుకుని స్వీయకవిత్వాలు చదువుకునే చిరు సభ. నేను లోపలికి వెళుతూ ఉంటే ఒక అమ్మాయి కరపత్రం ఒకటి చేతికి అందించింది.

“రండి! మనల్ని అణచి ఉన్న సంకెళ్ళని తెంచుకుందాం!”

ఎవర్ని ఎవరు ఎప్పుడు ఎలా అణచి పెట్టేరో తెలుసుకుందామని చదవటం మొదలు పెట్టేను.

“స్త్రీల మీద హింస ఒక భయానకమైన స్థితికి చేరుకుంది. కుటుంబ హింస! శారీరక హింస! మానసిక హింస!!... ఆర్థిక, సామాజిక, రాజకీయ మానవ హక్కులని మనం తిరిగి స్వంతం చేసుకోవాలి!!.. వివక్షను వ్యతిరేకించే ప్రతి ఒక్కరూ, హక్కుల ఉల్లంఘన జరిగిన ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా కోరుతున్నాం...”

తలెత్తి చూసేను.

సావిత్రి తనంత తాను పరిచయం చేసుకుంది.

‘అరె! ఈ పిల్లని మనింట్లో ఎవ్వరికైనా చేసుకుంటే బాగుంటుందే’ అనిపించి,

“చూడరా! ఈ పిల్లెవరో బాగుంది. మన వాళ్ళల్లో ఎవరికైనా నప్పితే ఎదురు కట్నం ఇచ్చి చేసుకుందాం!” అని పక్కనున్న తమ్ముడితో అన్నాను.

ఎక్కడైనా పెళ్ళీడు పిల్లడు కాని, పిల్ల కాని కనిపిస్తే వెంటనే వాళ్ళకి సంబంధాలు చూసే పద్ధతి కాదు నాది. మనం చూపెట్టిన సంబంధం బెడిసికొడితే నన్ను తిట్టుకుంటారనే భయం ఒకటి వెనక ఉన్నప్పటికీ అసలు కారణం అది కాదు. మనిషిని చూడగానే వాళ్ళ పూర్వాపరాలన్నీ అంచనా వేసేసి, ఎవరికి ఎవరు నప్పుతారో బేరీజు వేసేసే చాకచక్యం మా నాని పిన్నికి ఉందేమో కాని నాకు లేదు. అయినా సావిత్రిని చూడగానే తటాలున ఆ మాట నోటి వెంబడి వచ్చేసింది.

“మావయ్యగారూ! నేను! బుక్ అయిపోయానండీ!” అంది సావిత్రి అప్పటికప్పుడే వరస కలుపుతూ – “మీకంత సరదాగా ఉంటే మా అన్నయ్య మూర్తికి ఏదైనా మంచి సంబంధం చూసిపెట్టండి!” అంది.

సావిత్రిని కలుసుకోవటం అదే మొదటిసారి. మూర్తిని ముఖాముఖీ కలుసుకోవటం కూడా అదే మొదటిసారి. మా ఇద్దరికీ అభిరుచులలో కొన్ని పోలికలు ఉండటంతో అతనితో టెలిఫోనులోను, ఇ-టపాలోను తరచుగా మాట్లాడుతూనే ఉన్నాను కనుక ఒక విధంగా మూర్తి పరిచయస్తుడి కిందే లెక్క

“ఏమయ్యా! పోనీ నీకో పిల్లని చూసిపెట్టమంటావా” కరపత్రాన్ని మడచి జేములో పెట్టుకుంటూ మూర్తిని అడిగేను పెద్దరిందా భంగిమలో! అతను ‘అలాగే చూసిపెట్టండి’ అని అనుంటే నా ఎరికని తుపాకేస్తే పిల్ల లేదు.

“లేదండి. నాకు ఈ అమెరికాలో పెరిగిన పిల్ల వద్దు. మన దేశం వెళ్ళి మన సంప్రదాయంలో పెరిగిన పిల్లని, బాగా తెలుగు మాట్లాట్టం, పాట పాడటం వచ్చిన పిల్లని చేసుకుంటాను.”

‘శుభం!’ అనుకుంటూ అక్కడి నుండి తప్పుకున్నాను. అమెరికాలో పెరిగిన పిల్లల మీద అతను తెలిసో, తెలియకో విసిరిన విసురుకి కించిత్తు బాధపడ్డాను, ఇద్దరు ఆడపిల్లల తండ్రిని కనుక!

మూర్తి పోస్ట్ డాక్ పూర్తి చేసి ఉద్యోగాన్వేషణలో ఉన్నాడు. సావిత్రి ఇంకా పిహెచ్.డి. కోసం కృషి చేస్తోంది. అన్నా, చెల్లెలూ బాధ్యత, మర్యాద తెలిసిన వాళ్ళలా ప్రవర్తిం

(మిగతా భాగం పత్రికలో చదవండి)

## స్మృతి - యడ్లపాటి వేంకట సుబ్బారావు

నాకు జన్మనిచ్చిన నాలుగు మాసములకే - జనవరి 1945 - పరలోకమునకేగిన నా తండ్రిగారి గురించిన వివరాలు అంతగా తెలియవు. వారికి సంబంధించిన కొన్ని పుస్తకాలు లభ్యం. అవి....

- Chamber's Twentieth Century Dictionary; W&R Chambers Ltd; London 1935; Pages 1255; Price : not indicated.
- The Student's practical Dictionary of the Hindi Language (4th Edn. 1921): Ram Narain Lal; Publisher and Bookseller, Allahabad. Rs. 3/-
- John Milton : With an introduction by Henry Newbolt; Pages - 430; Price : not indicated.
- The new Standard Encyclopaedia and World Atlas (1936): The Times of India, Bombay : 1352 + 16 Pages; Price : not indicated.
- Madras Weekly Notes (M.W.N.)- All India Digest for 1938. Rs. 3-0-0; All India Criminal Digest for 1938; Rs. 9-0-0.
- Principles of Mahomedan Law 1926; 222 Pages; Rs. 5-8-0.
- **వసుచరిత్రము :** (శొంఠి భద్రాద్రి రామశాస్త్రిగారి పీఠికతో) ; వావిళ్ళ రామస్వామి శాస్త్రులు అండ్ సన్స్ ; 1915 ; 512 పేజీలు; వెల: ఇవ్వలేదు.
- **వేమన పద్యములు :** రంగస్వామి మొదలియార్ అండ్ సన్స్ ; 1911 ; 94 పేజీలు ; వెల : ఇవ్వలేదు.
- **వేమన రత్నములు :** సరస్వతీ బుక్ డిపో, బెజవాడ ; 1932 ; 96 పేజీలు : వెల : రూ. 1-0-0.
- **శబ్దార్థ చంద్రిక(అను)ఆంధ్ర నిఘంటువు :** మహంకాళి సుబ్బరాయనిచే వ్రాయబడినది; వావిళ్ళ ; 1913 ; వెల : ఇవ్వలేదు.
- **అప్పకవీయము :** బ్రహ్మశ్రీ శతావధాని పురాణం సూర్యనారాయణ శాస్త్రుల వారిచే బరిష్కృతము ; వావిళ్ళ ; 1910 ; 300 పేజీలు ; వెల : ఇవ్వలేదు.
- **కుమారసంభవము :** వావిళ్ళ ; 1914 ; 272 పేజీలు ; వెల : 1-4-0.
- **భీమేశ్వర పురాణము :** వావిళ్ళ ; 1919 ; 142 పేజీలు ; వెల : ఇవ్వలేదు.
- **నామలింగాను శాసనము (అను) అమరకోశము** ; వావిళ్ళ ; 1917 ; 396 పేజీలు; వెల : ఇవ్వలేదు.
- **మాలపల్లి** (ఒకటవ భాగము) ; ఉన్నవ లక్ష్మీనారాయణ ; ఆంధ్ర గ్రంథమాల ; 1935 ; పేజీలు : 626 ; వెల : ఇవ్వలేదు.
- **వేయిపడగలు :** విశ్వనాథ సత్యనారాయణ ; రసతరంగిణీ

The Illustrated Weekly of India వారు పాతిక సంవత్సరాలు (1910-1935) నిండిన సందర్భంగా With best compliments గా పంపించిన మెమెంటో ప్రతిరూపం




'వసుచరిత్రము' పుస్తకంలో రాసుకున్న పద్యం :



గ్రంథమాల - 9 ; 1/4 డెమ్మీ సైజు ; 416 పేజీలు ; వెల : రు. 2-8-0.

- **రాఘవ పాండవీయము** (శతఘంటము వేంకట రంగశాస్త్రిగారి ఉపోద్ఘాతముతో) ; వావిళ్ళ ; 1910 ; 202 పేజీలు ; వెల : ఇవ్వలేదు.
- **ఆంధ్రపత్రిక సంవత్సరాది సంచికలు** - 3 ; 1922, 1925, 1926.

ఆయన స్వతహాగా కవి, రచయిత అని ఎరుక. 'ఆంధ్రపత్రిక సంవత్సరాది సంచిక'లలో అనేక విమర్శనాత్మక వ్యాసాలు రాశారు. అందులో మూడు మాత్రం లభ్యాలు -

**మనుచరిత్ర విమర్శనము** (1922)
**రామాయణ నీతిసారము** (1925)
**సూరనార్యుని ప్రేమవర్ణనలు** (1926)

**'భారతి'** మాసపత్రికలో ఛందోబద్ధ కవిత్వం రాసిన దాఖలాలు ఉన్నవి. వాటిని సంపాదించే ప్రయత్నంలో ఉన్నాను.

**'అసిధార'** అనే చారిత్రాత్మక నాటకం వ్రాత ప్రతి లభ్యం.

**'శ్రీమదాంజనేయ శతకము'** 1935లో ప్రచురించారు. దానిని మరల ప్రచురించాలన్నది అస్మదీయ సంకల్పము.

వీటిని బట్టి ఆయన వ్యక్తిత్వాన్నీ, సాహిత్యాభిరుచినీ అంచనా వేసుకోవడానికి కొంతలో కొంత వీలయింది.

బాపట్లలో డిస్ట్రిక్ట్ కోర్టు వకీలుగా ప్రాక్టీసు చేశారట. 'అజాతశత్రువు' అని ఆయన్ని తెలిసిన వాళ్ళు నా చిన్నతనంలో అనేవాళ్ళు. బాపట్ల బార్ అసోసియేషన్ వారి గోల్డెన్ జూబ్లీ సావనీర్‌లో ఆయన గురించి ఇలా ప్రచురించారు :

***Sri. Y. V. Subba Rao.***

**Sri Y. V. Subba Rao was the pet student of late Sri Vavilakolanu Subbarao, the great Andhra poet. Like his guru Sri Y. V. Subbarao would also have obtained a place in Telugu Literature but for his premature death. He was a great optimist and passionately fond of contract Bridge A tournament in contract Bridge is held every year in the local Town-Hall Reading Room Club in commemoration of his memory. He was incapable of offending any one and endeared himself to one and all.**

నా తండ్రిగారు 1940లో బాపట్లలో మాయాబజార్‌లో స్వంత యిల్లు నిర్మించారు. ఆ యింట్లోనే 1944లో పుట్టి పెరిగాను.

'రాఘవ పాండవీయము' పుస్తకంలో తనకు తాను 'బాలకవి'గా అభివర్ణించుకున్న విధము










**యడ్లపాటి వేంకట సుబ్బారావుగారు**
*(ఆంధ్రపత్రిక సంవత్సరాది సంచిక (1925)లో ప్రచురింపబడిన ఫొటో)*

ఎంతో యిష్టపడే ఆ యింటితో రుణానుబంధం తెంచుకోవాల్సి వచ్చింది - మారే కాలంలో పిల్లల భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా.

నా తండ్రిగారిది గుంటూరు జిల్లాలోని యడ్లపాడు. అక్కడ మాకు స్వంత పెంకుటిల్లు ఉండేది. ఆ యింటి కెదురుగా, గుడి కట్టవద్దన్న, ఆంజనేయస్వామి వారి ఆలయం ఉంది. ఆ ఆలయంలో శిలాఫలకంలో ఆలయ ధర్మకర్తగా నా తండ్రిగారి పేరు చెక్కబడి ఉంది. దాన్ని బట్టి ఆయనకి దైవచింతన ఉండేదని తెలిసింది. బాపట్లలో డిస్ట్రిక్ట్ కోర్టు వకీలుగా ప్రాక్టీసు చేశారట. అజాతశత్రువు అని ఆయన్ని తెలిసినవాళ్ళు నా చిన్నతనంలో అనేవాళ్ళు. ఆయన రాసిన 'అసిధార' అనే చారిత్రాత్మక నాటకం లభ్యం. మిగతా రచనలు ఏం చేశారో ఎవరికెరుక? ఇంతకుమించి మా తండ్రిగారి గురించి చెప్పడానికేం కనపడ్డంలేదు.

నా తండ్రిగారనే కాకుండా, ఆయనకున్న సాహిత్యాభిలాషను దృష్టిలో ఉంచుకుని, నాకు అత్యంత ప్రియమైన కథాప్రక్రియలో, ఆయన స్మారకార్థం ప్రతి సంవత్సరం 'కథావాహిని' సంకలనాన్ని వెలువరిస్తున్నాను. అలాగే వీలు చిక్కినప్పుడల్లా 'కథాపీఠం' పురస్కారం సాటి రచయితకు అందజేస్తున్నాను.

**- వై.వి.యస్.ఆర్.యస్. తల్పశాయి**

